విజయ సురేష్ కంబైన్స్

సాహసగాళ్లు

స్యూజి కలర్

నిర్మాత
డి.రామానాయుడు

దర్శకత్వం
బోయిన సుబ్బారావు



నటీనటులు

నటశేఖర కృష్ణ	జయచిత్ర
గుమ్మడి	ప్రభ
సత్యనారాయణ	రమాప్రభ
గిరిబాబు	గిరిజ
అల్లు రామలింగయ్య	రాధాకుమారి
నగేష్ - రావి కొండలరావు	మమత
వీరభద్రరావు - పి. జె. శర్మ	కల్పనారాయ్
కె. కె. శర్మ - జి. ఎన్. స్వామి	కల్పన
రవికుమార్ - బూసం నాగేశ్వరరావు	వాణి
సీతారామ్ - బాలక్రిష్ణ	
గోపాలక్రిష్ణ - జయరావు	

0-15 పైసలు

కథాసంగ్రహం

ఉంగరాల సాంబయ్య-సత్యం ఒకే వూరివాళ్లు. చిన్నప్పటినుండి సావాసగాళ్లు. వాళ్లు మొదట పోట్లాడుకోవటం తరువాత కలిసి పోవడం వాళ్ళ అలవాటు. సాంబయ్య కొక కూతురు రాణి; సత్యానికి ఒక కూతురు సీత వున్నారు. వాళ్ళ తండ్రులలాగానే వీళ్ళిద్దరుకూడా సావాసగత్తెలు. కానీ వీరిద్దరు కలిసి మొదట ఆనందంగా మాట్లాడుకోవటం- చివరకు పోట్లాడుకుని విడిపోవటం- వీళ్ళ అలవాటు.

రాము చెక్కబొమ్మలు చేసే ఒక కళాకారుడు. తల్లి దండ్రులు పోయాక తన వూరు వదిలి సత్యం యింట్లో అద్దెకు వుంటూ బొమ్మలుచేసి బస్తీలో అమ్ముకుంటూ వుంటాడు. సత్యానికి రాము అంటే ఎక్కడలేని గౌరవం అయినా సీతకు మాత్రం రాము అంటే తేలిక. అడుగడుగునా రాముని ఏడిపిస్తుంది.

ఉంగరాల సాంబయ్య తన కూతురు రాణిని పట్నంలో వ్యాపారం చేస్తున్న ప్రకాష్‌కు యిచ్చి అప్పుచేసి పప్పు కూడు అన్నట్టు ఆర్భాటంగా పెళ్ళి చేస్తాడు. సత్యంమాత్రం కట్నమిచ్చి తన కూతురికి పెళ్ళి చేయలేక ఇబ్బందిపడుతూ వుంటాడు.

ఒకరోజు సీతకు పెళ్ళిచూపులు జరిగి కట్నంలేని కారణంగా సత్యాన్ని అవమానించి పెళ్ళివారు వెళ్ళిపోతారు. ఆస్థితిలో సత్యం బాధను, సీత దుఃఖాన్ని అర్థం చేసుకున్న రాము సీతను పెండ్లి చేసుకుంటాను అంటాడు. రాము, సీతల పెళ్ళి జరిగిపోతుంది.

రాము బొమ్మలమ్మే కొట్లో చెయ్యని నేరానికి నిందల పాలై భార్య ప్రోత్సాహంతో మరో బొమ్మల కొట్లో చేర డానికి పట్నం వెళతాడు. పట్నంలో తన చిన్ననాటి సావాస గాడు ప్రకాష్ కలుస్తాడు. తమ సావాసం సార్థకమయ్యేట్టు ఇద్దరూ కలసి సొంత బొమ్మలకొట్టు పెడదామని ప్రకాష్ రాముని ఒప్పిస్తాడు. రాము రాత్రింబవళ్లు శ్రమపడి చిన్న బొమ్మల కొట్టును పెద్ద ఫ్యాక్టరీగా పెంచుతాడు. ఒకరోజు రాణి పుట్టిన రోజు పండుగలో రాము భార్య సీతను రాణి అవమానించుతుంది. రాణి ప్రోత్సాహంతో ప్రకాష్ రాముని ఫ్యాక్టరీనుంచి వెళ్ళగొడతాడు. రాము స్వయం కృషితో ప్రభుత్వ బహుమతి పొంది స్వంత ఫ్యాక్టరీ పెట్టు కుంటాడు.

రాము లేని కారణంగా ప్రకాష్ ఫ్యాక్టరీ మూత పడు తుంది. చేసేదిలేక ప్రకాష్ స్మగ్లింగ్‌లోకి దిగుతాడు.

కూతురు అల్లుళ్ళమీద ప్రేమతో ఆస్తంతా అమ్ముకున్న ఉంగరాల సాంబయ్య కూతురుదగ్గర దర్జాగా బ్రతకవచ్చు నన్న ఆశతో వస్తాడు. కానీ వాళ్ళు ధనమదంతో సాంబ య్యను అవమానించి వెళ్ళగొడతారు. దిక్కులేక సాంబయ్య రాము ఇంటికి చేరతాడు.

ఆ తర్వాత సావాసగాడైన రాముకు ద్రోహం చేసిన ప్రకాష్ గతి ఏమవుతుంది-?

సావాసగత్తెను అవమానించిన రాణీ గతి ఏమవుతుంది?

డాబూ దర్జాలకు పోయి కన్నకూతురుచే వెళ్ళగొట్టించు కున్న సాంబయ్యను సావాసగాడు సత్యం ఎలా ఆదు కున్నాడు-?

"కాంచనము - పాపము కవలపిల్లలు
కలిసి రెండు పెరిగినపుడు కనపడవు కన్నులు"
అలాంటి కనులను విప్పే కమ్మని కథే "సావాసగాళ్ళు"

వెండి తెరపై చూడండి.

పాటలు

పాట నెం. 1

రచన : జాన్సన్

పాడినవారు : సుశీల & బృందం

A ఆమె: అమ్మల్లార–అక్కల్లార
గోంగూరకే
అనగనగ బ్రహ్మదేవుడు
గోంగూరకే
ఏనుగున్ను చేయబోయి
గోంగూరకే
యాదమరచి మనిషినిచేసె
గోంగూరకే
ఆ ప్రాణి భూమ్మీద
గోంగూరకే
ఏదీగాక యాతనపడే
గోంగూరకే

B అమ్మొమ్మో అటుచూడు
గోంగూరకే
కీలుగుర్రం కుర్రోడు
గోంగూరకే
కిఱ్ఱుకిఱ్ఱు మన్నాడు
గోంగూరకే
తోలలేక గుర్రాన్ని

గోంగూరకే
తూలి - తూలి

C నోరు లేని చిన్నోడు
గోంగూరకే
బ్రేకుల్లేని సైకిలెక్కి
గోంగూరకే
నీరులేని చెఱువుకొచ్చి
గోంగూరకే
అడుగులేని కడవముంచి
గోంగూరకే
నీళ్ళాడి పోయాడంట
గోంగూరకే

D అమ్మొమ్మొ తిప్పలాడి
గోంగూరకే

పట్నంలో చదివింది
గోంగూరకే
పల్లెటూరికొచ్చింది
గోంగూరకే
సన్నచీర కట్టింది
గోంగూరకే
పాపం సింగారమనుకుని
గోంగూరకే
సిగ్గంత పైకేసె
గోంగూరకే

రాము : అనగనగ ఒకకొయ్య
గోంగూరకే
కొట్టినా పలకనంది
గోంగూరకే

మొట్టినా మూల్గనంది
గోంగూరకే
చేతనైతె చెక్కి చెక్కి
గోంగూరకే
శిల్పంగ మలచమంది
గోంగూరకే
అది తెలిసి ఒకశిల్పి
గోంగూరకే

పాట నెం. 2

రచన : ఆత్రేయ ప్లేబాక్ : పి. సుశీల & కోరస్

పల్లవి :

సీత : తొక్కుడు బండబ్బీ
ఓ లబ్బరు బండబ్బీ
ఎక్కినోడు ఎక్కితే
ఎనకా ముందయ్యిందంట
ఓరబ్బీ ఎనకా ముందయ్యిందంట ॥తొక్కుడు॥

చరణం -1

సీత : చక్రాల్లో గాలుందా పట్టి చూడు
బెల్లు చక్కంగా మోగుతుందా కొట్టి చూడు
హాండిల్ ఎట్టుందో ఎత్తి చూడు
బ్రేకు పట్టేదో పట్టందో లాగిచూడు

కోరస్: గోఏందో – గోవిందా
ఏ కీలు కాకీలు వూడొచ్చేరోయ్
నీ సైకీలు మోకాలు కసరత్తేరోయ్ ॥తొక్కుడు॥

చరణం – 2

సీత : పిల్లోడు చూపులకు గట్టోడే
ఆడపిల్లొక్క తాపిస్తే ఆగలేడే

అడవి తడిపి శివమెక్కి వస్తాదే
ఆడమంటె మద్దెల ఓటిదంటాడే

కోరస్ : గోవిందో -- గోవిందా
ఏమాట కామాట చెప్పాలిలే
ఈ వూరంతా ఒప్పుకున్న మంచోడులే -

॥ తొక్కుడు ॥

పాట నెం. 3

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రమణ్యం

అతడు : ఆనందమానంద మాయెనే
అందాల బొమ్మకు సిగ్గాయెనే

ఆమె : ఆనంద మానందమాయెనే
ఆ సిగ్గు నీకెంతో ముద్దాయెనే ॥ఆనంద॥

చరణం 1 :

అతడు : ఆకులు రాలే కాలంలో
చిగురులు వేయుట చూచానే

ఆమె : ఆశ నిరాశై పోయేవేళకు
అందలమెవరో తెచ్చారే

అతడు : కొయ్యబొమ్మలు చేసేవాడికి
కుందన మెవరో యిచ్చారే

ఆమె : ఆ కుందనానికి గుండెను పొదిగి
కోరిక లెవరో రేపారే ॥ఆనంద॥

చరణం 2 :

అతడు : వెచ్చవెచ్చని కౌగిలింతకు
కమ్మదనమూ వచ్చేనే

ఆమె : కమ్మకమ్మని కలలూ నేడు
కాళ్ళువచ్చి నడిచేనే

అతడు : కాళ్ళు నాలుగు కలిసినపుడు
కాలమాగిపోవునే
ఆమె : ఆగిపోయిన కాలమునకు
అక్కసెంతో చెప్పలేనే ॥ఆనంద॥

పాట నెం. 4

రచన : పాడినవారు :
కొసరాజు ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల,
మాధవపెద్ది, పిఠాపురం

బంగారు తల్లివి నీవమ్మా
నిను నమ్మినవారికి బాధలేవీ రానేరావమ్మా
మాఇలవేల్పువు నీ వేనమ్మా
మహిమలు చూపే అంబవు ॥బంగారు॥

చరణం : 1

సూళ్ళూరుపేట చెంగాళమ్మవు
కొండపాటూరు పోలేరమ్మవు
అద్దంకమ్మవు – పెద్దింటమ్మవు
అనకాపల్లి నూకాలమ్మవు
దొనకొండలో గంగమ్మవు నీవు
బెజవాడ కనకదుర్గవు నీవు–
బంగారు–ఝునక్–ఝునక్ తా ॥బంగారు॥

చరణం : 2

ఉగ్రంగా కన్నెత్తి చూశావంటె
గప్పు గప్పున చింత నిప్పులే రాలు
సింహగర్జన నీవు చేశావంటె
ఫెళఫెళా ఫెళఫెళా పిడుగులే రాలు

అభయ హస్తంబిచ్చి ఆదరించావంటే
జల్లు జల్లుగ సిరుల జల్లులే కురియు
బంగారు-ఝునక్ఝునక్ తా ॥బంగారు॥

చరణం : 3

ఏ పేట కొలుపులు చేయిస్తాము
ప్రభలు గట్టి గుడిచుట్టు తిప్పిస్తాము
ముడుపులు చెల్లిస్తాము
మొక్కులు తీరుస్తాము
సంబరాలు చేయించి
తందనాలు తొక్కుతాము

తందనా-తందానా తహ-తహ-తహ-తహ
బంగారు ఝునక్ ఝునక్తా

॥బంగారు॥

పాట నెం. 5

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రమణ్యం

అతడు : కుచ్చిళ్లు జీరాడు కోకగట్టి
ఆ కొంగులోన దోరవయసు దాచిపెట్టి
నిలు నిలు నిలవమంటె నాతరమా
నిన్ను నిలువెల్ల దోచకుంటె మగతనమా

ఆమె : కుచ్చిళ్ళు జీరాడు కోకగట్టి
ఆ కొంగులోన కోరికంత మూటగట్టి
నిలు నిలు నిలవమంటె నాతరమా
నీకు నిలువు దోపిడివ్వకుంటె ఆడతనమా

॥ కుచ్చిళ్లు॥

చరణం : 1

అతడు : సిగలోన ముడిచావు మల్లెపూలు
అవి చెప్పినవి యిన్నాళ్ళ నీవూసులు

ఆమె : ఏడాది కిందటి జ్ఞాపకాలు
ఎగజిమ్ముతున్నాయి ఘుమ ఘుమలు ॥కుచ్చీళ్ల॥

చరణం: 2

ఆమె : గున్నమావి చిగురువేసెను
ఈరేయి వెన్నెలకే వేడు కాయెను

అతడు : కుర్రతనం నిన్ను కోరెను
నాలోని కోరికలకు వాడి పుట్టెను

అతడు : పట్టె మంచం పడుచు దాయెను
దానిపై పరుపుకేదో మెరుపు వచ్చెను

ఆమె : ఒట్టేసి పగలు వెళ్లెను
నీ ముందు వోడనని రాత్రి వచ్చెను ॥కుచ్చీళ్ల॥

చరణం: 3

అతడు : నెలవంక చూస్తోంది నీవంక
ఈ నెల మొత్తం ఈలాగే వుంటదంట

ఆమె : చలిగాలి వీస్తోంది కిటికీ వెంట
తలుపేసు కుంటేనే మంచిదంట ॥కుచ్చీళ్ల॥

పాట నెం. 6

రచన : పాడినవారు:

అప్పలాచార్య కోవెల శాంత, రాఘవులు

ఆమె : జాగేల – ఏలగా
ఇక జాగేల – ఏలగా — ॥

ఆమె : వలపులు నాలో పొంగిపారెను
అతడు: ఊహలు ఏవో తొందరించెను
ఆమె : నీ కోసమే జన్మము
అతడు: నిన్నేలుటే ధర్మము ॥జాగేల॥

పాట నెం. 7

రచన : పాడినవారు :
అప్పలాచార్య యస్. పి. బాలసుబ్రమణ్యం

శివాశివా భవా ధవా యువా, నన్నుగావరా
మహాఝటా నటా హరోం హరా – నన్ను బ్రోవరా
ధరాధరా సుతావరా చరాచరా – భూతరక్షకా
సుధాకరా ధరా సరాసకీ దయామయా – మోక్ష
ప్రియరా ॥

పాట నెం. 8

రచన : పాడినవారు :
అప్పలాచార్య యస్. పి. బాలసుబ్రమణ్యం

అండపిండ బ్రహ్మాండముల నేలు గండరగండడు
మహావిష్ణువే నీదు అల్లుడై వచ్చినాడు —
దర్శన మిచ్చినాడు
సిగరెట్లు, సినిమాలు, కాఫీలు, ధరణిపై నిలుచుదాక
నీవు నా భక్తుండవై – ఉత్తముండవై బ్రతికి
యుండు—

పాట నెం : 9

రచన : పాడినవారు :
ఆత్రేయ ఎస్. పి. బాలసుబ్రమణ్యం

ఈలోకం ఒక నాటకరంగం
ఈ జీవితమే పొంగి కుంగు కడలి తరంగం

చరణం :

నీ యిల్లే నీకు నీడనివ్వదు
నీ వాళ్లే నీకు తోడువుండరు
నీ ధనం తొలిగినప్పుడు
నీ అహం తొలిచినప్పుడు
నిన్నాదుకునే వారలే
నిజమైన మనుషులు
అవి నిలకడైన మమతలు ॥ఈ లోకం॥

చరణం : 2

ఓడలేమొ బండ్లమీద వస్తాయి
ఆబండ్లే ఓడలెక్కి వెళతాయి
ఎవరికెవరు అనుకుంటే
బ్రతుకే ఓ స్మశానం
ఒకరి కొకరుగా వుంటే
మిగులుతుంది మంచితనం ॥ఈ లోకం॥

చరణం : 3

కాంచనము పాపము కవలపిల్లలు
కలిసి రెండు పెరిగినపుడు
కనపడవు కన్నులు
నీ గొంతు ఆరి పోతుంటే
నీ గుండె పగిలి పోతుంటే
నీ రక్తం కన్నీరై కడుగుతుంది గతమును
నీకు తొడుగుతుంది మనసును ॥ఈ లోకం॥

సాంకేతిక నిపుణులు

కథ : బాలమురుగన్
మాటలు : మోదుకూరి జాన్సన్
పాటలు : ఆత్రేయ, కొసరాజు, అప్పలాచార్య
సంగీతం : జె. వి. రాఘవులు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : ఎ. వెంకట్ S. I. C. A.,
కళ : జి. వి. సుబ్బారావు
మేకప్ : పోతరాజు
దుస్తులు : యం. కృష్ణారావు
నృత్యం : హీరాలాల్
ఛీఫ్ ఎడిటర్ : కె. ఏ. మార్తాండ్
స్టంట్స్ : మాధవన్ – రాజు
స్టిల్స్ : సారథి
పబ్లిసిటీ : ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటీ : ఎన్. వి. కె. ఆర్ & సన్స్

ప్రాసెసింగ్ : ప్రసాద్ ఫిలిం లేబొరేటరీ
ప్రెస్ రిలేషన్ : శ్రీకృష్ణ
ప్రొడక్షన్ మేనేజర్ : డి. కోటేశ్వరరావు
ప్రొడక్షన్ కంట్రోలర్ : ఎన్. మొహిద్దీన్
కెమెరామెన్ : పి. చంగయ్య
ఎడిటింగ్ : ఎన్. సాంబశివరావు
సాంగ్స్ రికార్డింగ్ అండ్ రీ-రికార్డింగ్ : స్వామినాథన్
అసోసియేట్ డైరెక్టర్స్ : సి. పుల్లారావు. బి. ఎస్‌సి. జి. రాజేంద్రప్రసాద్
స్టూడియో : వాహిని
ఆఫీస్ ఇన్‌చార్జి : యస్. వి. రమణి, కోదండరామన్, పి. నాగేశ్వరరావు
అవుట్‌డోర్ యూనిట్ : సుజాతా ఇంటర్నేషనల్

దర్శకత్వం : బోయిన సుబ్బారావు. B.Sc.,

సహాయకులు

కెమెరా	: కె. రవీంద్రబాబు	ట్రాన్స్‌పోర్ట్	: రమణయ్య, కుమరన్, దొరై, గోవిందరాజన్
డైరెక్షన్	: వై. ప్రసన్న కుమార్	ప్రొడక్షన్	: పొన్నుస్వామి, పెరియస్వామి, శంకర్, ఆర్ముగం, క్రిష్ణ స్వామినాథన్, నరసింహన్
కళ	: శాయికుమార్	జూనియర్ ఆర్టిస్టు ఏజెంట్	: సూర్యనారాయణ
మేకప్	: సుబ్రమణ్యం, దాసు		
దుస్తులు	: సత్యనారాయణ, హరి, శ్రీనివాస్, వెంకటేష్		

*

డిస్ట్రిబ్యూటర్లు :

ఆంధ్ర అండ్ రాయలసీమ :

నవయుగ.

తెలంగాణా

విజయ & సురేష్ పిక్చర్స్.

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-520004. ఫోన్ నెం. 75302


విజయ సురేష్ కంబైన్స్
సాహసగాళ్లు
ఫ్యూజికలర్